# త్యాగమా? అవమానమా?

● సూరిశెట్టి సాంబశివరావు బాబ్జీ ●

●

ఆ అబ్బాయి నాతో కూడా ఆ కార్ఖానాలో కొన్నాళ్ళనుంచీ పనిచేస్తూ వున్నాడు. వయసు కూడా ఎంతో వుండదు-ఏ తొమ్మిదో, పదో, పన్నెండో అంతే; ఈ వేళ ఆకస్మాత్తుగా ఇంటికెళ్లి పోయేప్పుడు మేనేజరుగారితో ఎంతో జాలిగొల్పేట్టు ఏదో విన్నవించుకుంటున్నాడు. అదేమిటా అని వినగా వినగా ఆఖరికతను రోజుకూలీ ఇంకో కాణీ మాత్రం ఎక్కువిమ్మని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నట్టు తెలిసింది. పాపం ఆ అబ్బాయి రోజల్లా పొద్దుకుంకే చెమటోడ్చి కష్టపడితే కాని అతనికి దొరికేది ఒక్క అణా డబ్బులే!

"యుద్ధంరోజులు బాబయ్యా, అన్నీ పిరమై పోయినై. బజార్లో కెళ్ళి సరుకుల్లో మాటాడితే, ఆ యిచ్చే బియ్యంగింజల్లో మా కడుపు లసలే నిండిపోతున్నాయా? కడుపునిండా తిండయినా సంపాయించుకోలేకపోతే ఎలా తండ్రీ! ఈ దిక్కుమాలిన కడుపులు అంతపురాపురమంటున్నాయ్" అంటూ కాళ్ళమీదపడి అడుక్కున్నా డతను.

మేనేజరుగారిది విని ఎక్కడా లేని కోపం తెచ్చుకుని ఒక్కసారిగా ఆ పసికందుపైని బడ్డారు. ఉగ్రుడైపోయి సింహగర్జనలు చేసుకుంటూ ఆయన ఆ అబ్బాయిని చెడా-మడా బాదేశాడు! తట్టు తేరిపోయేలాగా కొట్టేశాడు!

పాపం పసిబాలుడైన అబ్బాయి గొల్లున యేడ్చాడు—

"ఇదుగో, యీ అణా కూడా తీసుకోండి. మా దణ్ణంగా! నా తిండికూడా యిచ్చేకండి. అసలు మేం బీదవాళ్ళంగా పుట్టాం. ధనవంతుల క్రింద పని చెయ్యడానికే పుట్టాం-అందుకే బహుశా మీకు అన్నివేళల సేవచెయ్యాలి. మా కున్నదంతా అర్పించుకునికూడా మిమ్మల్ని సుఖపెట్టాలి. బీదవాళ్ళే-పసిపిల్లలే కదా యేముంది గనక! అంతేనంటారా బాబయ్యా! మీ ముందు మా కడుపు కేమాత్రమూ విలువలేదు" అంటూ అతను యింకా యేడవ సాగాడు. మేనేజరుగారు అవమానపడ్డ దృష్టితో అతనివేపు కోపంగా - అక్కసుతో- కొరకొరా చూస్తున్నారు.

నాకా అబ్బాయిపైని సమయానికి ఎందుకో జాలి కలిగింది. "నిజమే, అతను చెప్పిందంతా రైటే అనుకున్నాను. టక్కున జేబు తడిమి చూసుకోగా నా దగ్గిర ఓ కాణీ మాత్రం మిగిలి వుంది. ఈ వేళ పని వొత్తిడిమూలాన ఓ చిన్న బీడీ ముక్కయినా కొనుక్కుందికి వీలు లేక పోయింది. చటుక్కున ఆ కాణి తీసి అతని కిచ్చేసి "ఇదుగో ఇంక వెళ్ళిపో, నీ కూలిడబ్బులు కిట్టాయి గదూ!! యజమాని బాబుతో యీ పాటి సరదాగా ఎప్పుడూ కయ్యాలాడకూడదు- దయతో మనకి అన్నదాత! కష్టకాలంలో మనలాంటి నిరుపేదలకి పాయపడే మహారాజు!" అంటూ ఏదో ఉపదేశాలిచ్చి పంపించేశాను. కాని నా వాద యింతమట్టుకి వాటిలో ఒక్కదానికీ ఒప్పుకోలేదు. ధర్మాత్ములాగ నన్ను ముఖస్తుతి చేస్తూంటే ఎలా ఒప్పుకుంటుంది!

అక్కడ మేనేజరుగారు నిష్కారణంగా నాపైని కోరగా- కోపంగా- చూస్తూ చింతనిప్పుల్ని కక్కుతున్నారు. ఆ వుద్రేకంలో - ఆ ఉగ్రరూపంలో- నన్ను ఎన్నెన్నో తిట్లు తిట్టి- వెళ్ళిపోయారు. ఆఖరి కెంతవరకూ వొచ్చిందంటే ఇంటికెళ్ళిపోయేప్పుడు నా కొచ్చే కానీ కూలీ డబ్బుకూడా దొరకలేదు. చెప్పకొచ్చాడు వెళ్ళే "పోపోవయ్యా, నీకీవేళ కూలి లేదు గీలి లేదు. నువ్వు మేనేజరుగార్ని అవమానించావ్. రేపట్నుంచి నువ్వు పనిలోకి రానక్కరలేదు. నిన్ను బర్తరఫ్ చేశాం" అంటూ జవాబొచ్చింది. ●

అన్నీ విన్నాను- శ్రద్ధగా విన్నాను- టుమీయని కాబరాపడి మళ్ళీ మొరపెట్టుకున్నాను కూడా- "పిల్లలుగలవాణ్ణి తండ్రీ నన్ను కటాక్షించండి బాబూ, నేను చచ్చిపోతాను. నా యింటిల్లి పాదీ తిండిలేక గిలగిల గింజుకు చచ్చిపోతారు."

ఎన్నివిధాలగా బ్రతిమాలుకున్నా ససేమిరా ఆ శ్రీమంతుల కరుణ కరుగలేదు. వెంటనే ఓ బంట్రోతుని పిలిపించి నన్ను ఫ్యాక్టరీ కాంపౌండు నించి అవతలికి గెంటించివేశారు.

బయటికి రాగానే మనసు ఘొల్లుమని యేడవ సాగింది. ఆలోచనలో పడ్డాడు—"రోజల్లా కష్టపడి కష్టపడి ఈ ఉత్తచేతుల్తో యింటికెలా వెళ్ళను" అని—వెళ్తూ వెళ్తూ యీ సందర్భంలో బడి కాంతి మార్గాన్ని ఆలోచించుకుంటూన్నంతలో టుపీయని మేనేజరుగారి "నువ్వు నన్ను అవమానం చేశావ్. కూలిడబ్బులే కాదు నౌకరీకూడా ఇంక ఊన్నా" అన్నమాటలు ఉండుండి నా చెవుల్లో గింగురుమన సాగినై. నా భావిజీవిత కార్యక్రమం భయంకరంగా నా కళ్ళయెదుట నాట్యమాడుతోంది.

"నేను నిజంగా ఆ నిరుపేద అబ్బాయికి ఓ కాణీ దానంచేసి యజమానిని అవమానం చేశానా? నాకు దొరికే కూలిడబ్బులే రెండణాలు! అంటే నా విలువే ఒక బేడ! అందుకే నా కంటివాడికి కిద్ది ఓ విశేషమైన త్యాగమే అయినా ఆలోచించారు గారు హృదయంలేని యజమానులు!

ఇలా ఆలోచించుకుంటూ, ఆలోచించుకుంటూ నేను యింటిసమీపాని కొచ్చేశాను.

మనసులో మళ్ళా కల్లోలం బయల్దేరింది.

"యేమిటి చెప్పేది? యింకేది దారి?" అని—

నా నిరపరాధ నేత్రా లా క్షణంలో విలువైన రెండుమూడు వెచ్చటిచుక్కల్ని కన్నీటిరూపంలో రాల్చివేసినై.

---


గ్రైప్ సిరప్



గ్రైప్ సిరప్ చంటిపిల్లలకు ...

సెల్లింగ్ ఏజెంట్లు:
బెస్ట్ అండ్ కంపెని లిమిటెడ్
పోస్టు బాక్సు నెం. 65, మద్రాసు.

పడ్డు వారిని నవ్వించుము

తయారుచేయువారు :
ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లెబొరేటరీ లిమిటెడ్.
మల్లేశ్వరం, బెంగుళూరు.